క్లుప్తంగా

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి



మహబూబాబాద్: రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రార్థనలు నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో గల ముస్లిం ఖబరస్థాన్, ఈద్గాలను చైర్మన్, కమిషనర్ ప్రసన్నరాణి సందర్శించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. కాంపౌండ్ వాల్ ఇతరత్రా పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి, ఇస్మాయిల్, ఏఈ సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి



తొర్రూరు: నకిలీ మొక్కజొన్న విత్తనాలు అంటగట్టిన కంపెనీపై చర్య తీసుకోవాలని నర్సింహులపేట మండలానికి చెందిన రైతులు శుక్రవారం డివిజన్ కేంద్రంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా ఇన్‌చార్జ్ వింజమూరి సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది నవంబర్‌లో శ్రీకర్ కంపెనీకి చెందిన హైబ్రీడ్ ఆడ మగ మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశామన్నారు. సమయం దాటినా కంకికి గింజపట్టు లేదన్నారు. బాధిత రైతుల నుంచి వివరాలు సేకరించిన సుధాకర్ సదరు కంపెనీకి నోటీసులు పంపి పరిహారం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. రైతులు నరసింహారెడ్డి, సంజీవ, వెంకన్న, శరత్ పాల్గొన్నారు.

పెద్దతండా వాసికి డాక్టరేట్



కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్దతండా జీపీకి చెందిన గుగులోత్ రవీందర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ వచ్చినట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.'ఏ స్టడీ ఆన్ సర్టెయిన్ ఫ్యాక్టర్స్ రిలేటెడ్ టు అకాడమిక్ పర్‌ఫార్మెన్స్ ఎమాంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్' అనే అంశంపై పరిశోధన నిర్వహించాడు.

ప్రజలు అండగా నిలవాలి



కేసముద్రం: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచి, గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ కోరారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని పెనుగొండ, మర్రితండా జీపీ, నర్సింహులగుడెం జీపీల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, శ్రావణ్, కట్టయ్య పాల్గొన్నారు.

మాసోత్సవాలు

మరిపెడ రూరల్: మండలంలోని డీఎస్నార్ జెండాల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆముదాలగడ్డ తండాలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం-2023, మహిళా, శిశు మాసోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామతార రెడ్యానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు వెయింగ్ మిషన్లను అందజేశారు. అనంతరం మహిళా, శిశు మాసోత్సవాలను ఉద్దేశించి సీడీపీఓ డెబోరా మహిళలు, శిశువుల ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించారు.

డోర్నకల్: మండలంలోని కస్నాతండా అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా శిశు మసోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్, సూపర్‌వైజర్ వెంకటరమణ, ఏఎన్ఎం రజిత, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపెల్లి గ్రామంలో ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌కు వెయింగ్ మిషన్‌ను కేతిరెడ్డి నరసింహరెడ్డి బహూకరించాడు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య, సర్పంచ్ వెల్పుల అంజనీ, ఉప సర్పంచ్ రామలింగం, అడిషనల్ సీడీపీఓ ఇందిర, సూపర్‌వైజర్ గౌసియా పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండలంలోని గుండంరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మానుకోట మహిళ, శిశు మాసోత్సవాలలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ కవిత, హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పల్లె ప్రగతి' దేశానికే ఆదర్శం

● అవార్డుల ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ రూరల్: అవార్డులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్: తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను పరిశుభ్రత, పచ్చదనం పరిచిన పల్లెప్రగతి పథకం దేశానికి ఆదర్శమని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డులను ప్రదాన మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆయా మండలాల్లోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మరిపెడ మండలంలోని 27, చిన్నగూడూరు మండలంలోని 10 ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు జాతీయ అవార్డులు ప్రదానం చేయడంతోపాటు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ మేథస్సు నుంచి పుట్టిన పల్లెప్రగతి నేటి ప్రపంచాన్నే ఆకర్షించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, మరిపెడ, చిన్నగూడూరు ఎంపీపీలు గుగులోతు అరుణరాంబాబు, వల్లూరి పద్మవెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, మరిపెడ, చిన్నగూడూరు ఎంపీడీఓలు కేలోతు ధన్‌సింగ్, శ్యాం సుందర్, ఎంపీఓ పూర్ణచందర్ పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన ఏడు పంచాయతీలకు శుక్రవారం బయ్యారంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు అవార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ. మండలంలో బాలాజీపేట, సంతులాల్‌పోడు తండా, కొత్తపేట, చర్లపల్లి, మిర్యాలపెంట, గురిమెళ్ల, జగ్గుతండా పంచాయతీలు ఉత్తమ అవార్డులకు ఎంపిక కావటం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, వైస్ ఎంపీపీ గణేష్, ఎంపీడీఓ చలపతిరావు, బయ్యారం సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీలు శైలజ, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల మండలానికి 27 జాతీయ అవార్డులు

గార్ల: గార్ల మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు 27 జాతీయ పంచాయతీ అవార్డులు వచ్చినట్లు ఎంపీడీఓ జి.రవీందర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో అవార్డులకు ఎంపికైన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ శివాజీచౌహాన్‌తో కలిసి ఆయన శాలువాలతో సత్కరించి అవార్డులను అందజేశారు. ముల్కనూరు పంచాయతీకి 8, చిన్నకిష్టాపురం పంచాయతీకి 6, సత్యనారాయణపురం 3, సీతంపేట 3, పెద్దకిష్టాపురం 2, బుద్దారం, సేరిపురం, రాజుతండ, కోట్యానాయక్‌తండా పంచాయతీలకు ఒక్కొక్క అవార్డు వచ్చినట్లు తెలిపారు.

దంతాలపల్లి: మండలం ప్రజావైద్యశాలలో టీబీ, క్షయ వ్యాధి నోడల్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న చలపతి, ఏఎన్ఎం కళావతికి ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డు లభించింది. శుక్రవారం ప్రపంచ టీబీ, క్షయ వ్యాధుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ శశాంక, జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్ సన్మానించి అవార్డులు అందజేశారు.

పరిశీలించిన చోటే పరిహారం ప్రకటన

● ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నెల్లికుదురు: ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు: ఇటీవలే కురిసిన భారీ వడగండ్ల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన పంటలను పరిశీలించడానికి వచ్చి పరిశీలించిన చోటే ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం ప్రకటించిన ఏకైక సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కొనియాడారు. మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామ పరిధిలోని ఎంకేఆర్ గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన 10గ్రామాల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీపీ, మండల అధ్యక్షుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

గూడూరు: మానవ జన్మనెత్తిన ప్రతీ ఒక్కరు కులమతాలకు అతీతంగా భగవంతుడిని ప్రార్థిస్తే ఆ కుటుంబం సుఖసంతోషాలతో సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని భూపతిపేట గ్రామంలో శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పూజలు చేశారు. సర్పంచ్ ఆవుల కవితఅశోక్‌యాదవ్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

కేసముద్రం: మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన ఓంకార్ అనే వ్యక్తి ఇటీవల నీటికుక్కల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, క్వింటా బియ్యం, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదు



మాట్లాడుతున్న విజయసారథి

గార్ల: తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయడంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారథి ఆరోపించారు. శుక్రవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ నెలకొల్పిన తర్వాతనే రాష్ట్రంలో బీజేపీ పార్టీకి ఓట్లు అడిగే హక్కు ఉందని పేర్కొన్నారు. నేడు బయ్యారం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర దాదాపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 700 కిలోమీటర్లు కొనసాగి వచ్చేనెల ఏప్రిల్ 5 వ తేదీన హనుమకొండలో ముగుస్తుందన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, మండల కార్యదర్శి వెంకన్న, కోటి, లోకేష్ పాల్గొన్నారు.

రైతులపై కేసీఆర్‌ది మొసలి కన్నీరు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు



మాట్లాడుతున్న రాంచందర్‌రావు

తొర్రూరు: వడగళ్ల వానతో నష్టపోయిన రైతులపై సీఎం కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నాడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్యతో కలిసి రాంచందర్‌రావు మాట్లాడారు. వడగండ్ల వానతో మొక్కజొన్న, వరి, మామిడి, మిరప పంటలకు తీవ్ర నష్ట వాటిల్లిందని, నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎకరాకు రూ.10వేలు అందించడం సరికాదన్నారు. ఒక్కో రైతుకు ఎకరాకు రూ.25వేల నుంచి రూ.50 వేల పరిహారం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలన్నారు. సమావేశంలో అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, నాయకులు దొంగరి మహేందర్, కొలుపుల శంకర్, పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, రవిబాబు, రాజేష్ పాల్గొన్నారు.

27నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో స్పైసీ డే రెస్టారెంట్ ఆధ్వర్యంలో ఈనెల 27నుంచి ఏడు జిల్లా స్థాయిల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మానుకోట బీఆర్ఎస్ యువజన పట్టణ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో తెలంగాణ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కప్‌ను ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, మురళీధర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు నాయిని భరత్, దేశబోయిన శ్రీపాల్, విజయ్, సందీప్ నాయక్, మహేష్, భరత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలపై భయం వద్దు

కురవి: పదో తరగతి పరీక్షలంటే భయం వద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు అన్నారు. శుక్రవారం మండలంలోని నేరడలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో పదో తరగతి బాలికలకు పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



పెద్దవంగర: పాలాభిషేకం చేస్తున్న ఎంపీటీసీ

తొర్రూరు రూరల్: అకాల వర్షాలతో తీవ్రంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు ఇస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు మండలంలోని కర్కాల గ్రామంలో శుక్రవారం పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు అంకూస్, సర్పంచ్ సెగ్గెం సురేఖ, ఉప సర్పంచ్ పసులాది వెంకన్న, రైతు కోఆర్డినేటర్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

పెద్దవంగర: రైతులకు నష్టపరిహారాన్ని ప్రకటించడంపై మండలంలోని రెడ్డికుంట తండాలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి



మరిపెడ రూరల్: ఉల్లెపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ రూరల్: గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండలం ఉల్లెపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు. మండలంలోని చిల్లంచర్ల గ్రామానికి చెందిన తాళ్ల పెద్దసుగుణమ్మ (95) అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ కొనియాడారు. మండలంలోని ఉగ్గంపల్లిలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకుఖిజీ ఆయూబ్ పాషా, లబ్ధిదారులు ఉన్నారు.

అక్రమ కేసులు బనాయించడం దారుణం



తొర్రూరులో ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు: రాజకీయ దురుద్దేశంతో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై అక్రమ కేసులు బనాయించడం దారుణమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి బిక్షంగౌడ్, ధీకొండ శ్రీనివాస్, భూసాని రాము, రాయిపల్లి రాజు, రాజేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రాహుల్‌గాంధీపై కేంద్రం పెట్టిన అక్రమ కేసులు పిరికిపంద చర్యలుగా భావిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్ అన్నారు.

బయ్యారం: రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడం తగదని పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకుడు బానోత్ వెంకటప్రవీణ్‌నాయక్ శుక్రవారం తెలిపాడు.

సభ్యత్వంపై అనర్హత వేటు విచారకరం

మహబూబాబాద్ రూరల్: రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం మీద అనర్హత వేటు వేయడం భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో నేడు చీకటి రోజని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే మోదీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

ద్విచక్రవాహనాలు మంజూరు చేయాలి



మరిపెడ రూరల్: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం భవన నిర్మాణ కార్మికులకు ఫోర్ వీలర్, ద్విచక్ర వాహనాలు మంజూరు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు యూనియన్ ఆధ్వర్యంలో మరిపెడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఇన్‌చార్జ్ అధ్యక్షుడు దారవత్ వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం తరఫున మోటార్ సైకిళ్లను మంజూరు చేయాలని యూనియన్ కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాజు, అంజయ్య, విజేందర్, దశరథ, అశోక్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లను ఇవ్వాలని అంబేద్కర్ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీఐటీయూ నాయకులు ర్యాలీగా వెళ్లి శుక్రవారం తహసీల్దార్ శివాజీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, సీపీఐఎం మండల కార్యదర్శి శ్రీను, సీఐటీయూ మండల అధ్యక్షుడు దైద వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

హర్షణీయం



మంత్రికి స్వీటు తినిపిస్తున్న ఉద్యోగులు

తొర్రూరు: సెర్ప్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పే స్కేల్ అందించడం హర్షణీయమని ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లి సుధాకర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందించి మిఠాయిలు పంచుకున్నారు. ఏపీఎం వరదయ్య, సీసీలు వెంకటయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

టీబీ నిర్మూలనపై ర్యాలీ

మహబూబాబాద్ రూరల్: టీబీ నిర్మూలనపై మహబూబాబాద్ మండలంలోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో చైతన్యం చేసే పనిలో భాగంగా శుక్రవారం అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, సూపర్ వైజర్ పమ్మి నాగబ్రహ్మాచారి, స్టాఫ్ నర్సులు జ్యోతి, శ్రీలక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కులవృత్తులకు అధిక ప్రాధాన్యం

పెద్దవంగర: కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంతో పాటు చిన్నవంగర గ్రామాల్లో తెలంగాణ వడ్డెర సంఘం జెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ సోమారెడ్డి, యాదగిరి రావు, వెంకన్న పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

కురవి: మండల కేంద్రంలోని పశువుల సంత, తైబజార్ సంత వేలం పాట వాయిదా పడింది. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి దివాకర్ అధ్యక్షతన, ఎంపీఓ సమక్షంలో సంత వేలం పాట నిర్వహించారు. అప్‌సెట్ ప్రైజ్ రాలేదని అధికారులు వేలంపాటలను 28వ తేదీకి వాయిదా వేశారు.

బైక్‌యాత్రకు స్వాగతం

కురవి: పెంచిన గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించాలని ఈనెల 10న భద్రాచలం నుంచి తెలంగాణ ఉద్యమకారుడు, తూతిక ప్రకాశ్ బైక్‌పై జన చైతన్య యాత్ర చేపట్టాడు. శుక్రవారం యాత్ర మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ రవినాయక్, ఎంపీటీసీ చిన్నంభాస్కర్, గోవర్దన్‌రెడ్డి, మధు, నాగరాజు పాల్గొన్నారు.


రూ.26వేల వేతనం ఇవ్వాలి

గార్ల: గ్రామదీపికలకు కనీస వేతన చట్టం ప్రకారం రూ.26వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐకేపీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏపీఎం సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభారాణి, ఉమ, వినోద, అనిత, లక్ష్మి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలి

కురవి: బాలికలు ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ పి.కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని నేరడలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సీరోలు మండలం మన్నెగూడెంలోని ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఆయూష్ వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరస్వతీ, సిబ్బంది వీరన్న, ఉపాధ్యాయులు కల్యాణి, సుహాసిని, పవిత్ర, రాజేశ్వరీ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



డోర్నకల్: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం భారతి సిమెంట్ డీలర్ కందుల నరేష్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశాడు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు విత్తనాల సుధాకర్, యశోధర్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

తొర్రూరు రూరల్: తాగు, సాగునీటిని ప్రతి వ్యక్తి పొదుపుగా వాడుకోవాలని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్ కోరారు. శుక్రవారం మండలంలోని అరిపిరాల గ్రామంలో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, ఉప సర్పంచ్ రాజు, కార్యదర్శి దేవయ్య, హెచ్ఎం సుధాకరాచారి, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, నాగరాజు, మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

కేసముద్రం: అస్వస్థతకు గురై మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించి, మానవత్వాన్ని చాటుకున్న సంఘటన మండలంలోని కేసముద్రం విలేజ్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో కొద్ది రోజులుగా వానరం తీవ్ర అస్వస్థతతో మృతి చెందింది. దీంతో కేసముద్రంవిలేజ్‌కి చెందిన హనుమాన్ భక్తుడు కముటం రామారావు, గ్రామపంచాయితీ సిబ్బంది అశోక్, జాన్సన్, సంజీవ సహకారంతో మృతిచెందిన వానరాన్ని ఊరి చివర ఖననం చేశారు.

దివ్యాంగులకు రేషన్‌కార్డులు ఇవ్వాలి

కురవి: దివ్యాంగులకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ ఇమ్మానీయేల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా, గౌరమ్మ, మల్లికార్జున్, సీతరామయ్య, యాకయ్య, మహేష్, రడం సారయ్య పాల్గొన్నారు.

పంటల పరిశీలన

బయ్యారం: మండలంలోని జగత్‌రావుపేట, కస్తూరినగర్ పంచాయతీల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను శుక్రవారం ఎంపీపీ మౌనిక, ఏఓ రాంజీ పరిశీలించాడు. కార్యక్రమంలో సర్పంచులు భాస్కర్, క్రిష్ణకుమారి, ఈఓలు ప్రవళిక, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకురాలి మృతి

కొత్తగూడ: సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ సీనియర్ నాయకురాలు నిమ్మగడ్డ సరోజినీదేవి అలియాస్ బేబక్క(80) శుక్రవారం మృతి చెందింది.

సీనియర్ నాయకుడి మృతి

గార్ల: మండల సీపీఎం సీనియర్ నాయకుడు మీసాల ముత్తయ్య(75) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం స్వగ్రామం దుబ్బగూడెంలో మృతిచెందాడు.

ప్రభుత్వ భూమిలో 'రియల్' దందా

నెల్లికుదురు: ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల దందా కొనసాగుతుంది. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 317లో సుమారు ఎకరం భూమిలో ఎలాంటి సంబంధం లేని గుర్తు తెలియని రియల్ వ్యాపారులు బండలను తొలగించేందుకు బ్లాస్టింగ్ పెడుతుండగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఆ భూమిని గతంలో విలేకరులకు కేటాయించారు. పనులను నిలిపివేసి వారం రోజులు తిరగక ముందే రెవెన్యూ అధికారులను లెక్క చేయకుండా శుక్రవారం మళ్లీ జేసీబీతో పనులు నిర్వహిస్తుండగా విలేకరులు అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు పనులు అడ్డుకున్నారు. గ్రీవెన్ సెల్‌లో ఫిర్యాదు చేసినట్లు విలేకరులు తెలిపారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామంలో వైద్యశాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోసాని పుష్పలీలా, ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు అంకూస్, ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, పాల్గొన్నారు.

పెద్దవంగర: మండలంలోని పడమటి తండాలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి సర్పంచ్ ధరావత్ రాజేందర్ నాయక్, ఎంపీటీసీ విజయతో ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, ఉప సర్పంచ్ వినోద, రాంకోటి పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని జోగ్యాతండాలో శుక్రవారం సర్పంచ్ ఆంగోత్ సరోజ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అపర్ణ, వైద్యుడు పృథ్వీ, కార్యదర్శి నాగయ్య, ఉప సర్పంచ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.